# ఆకాశవాణి హైద్రాబాద్ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## జాతీయ వార్తలు

తేది : 22.05.2017 సమయం : 0705 గంటలు

### ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ రోజు నుండి రెండు రోజుల పాటు గుజరాత్‌లో పర్యటించనున్నారు.

2. కెనడా, పాకిస్థాన్‌తో సంబంధాలున్న ఇద్దరు అనుమానిత ఉగ్రవాదులను సరిహద్దు భద్రతా దళం-బీఎస్ఎఫ్, పంజాబ్ పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు.

3. ఉత్తర కొరియా నిన్న జరిపిన బాలిస్టిక్ క్షిపణి ప్రయోగం నేపథ్యంలో ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి రేపు అత్యవసర సమావేశం జరపనుంది.

4. క్రికెట్‌లో ముంబై ఇండియన్స్ జట్టు 3వ సారి ఇండియన్ ప్రీమియర్ లీగ్ ట్రోఫిని కైవసం చేసుకుంది. హైదరాబాద్‌లో గతరాత్రి జరిగిన ఫైనల్ పోటీల్లో ఈ జట్టు రైజింగ్ పూణే సూపర్ జెయింట్స్ జట్టును ఓడించింది.

--------------

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ రోజు నుండి రెండు రోజుల పాటు గుజరాత్‌రాష్ట్రంలో పర్యటించనున్నారు. కచ్‌జిల్లాలోని కాండ్లా ఓడరేవుకు చెందిన పలు ప్రాజెక్ట్‌లను ప్రారంభించనున్నట్లు ఆయన ట్వీట్ చేశారు. అనంతరం గాంధీధామ్ ఏర్పాటు సమీపంలో జరిగే బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తారు. కచ్‌ప్రాంతంలోని నర్మదా శాఖ కాలువపై నిర్మించిన పంపింగ్ స్టేషన్‌ను ప్రారంభిస్తారు. అక్కడ కూడా ఆయన బహిరంగ సభలో పాల్గొంటారు. రేపు గాంధీనగర్‌లో ఆఫ్రికన్ అభివృద్ధి బ్యాంక్ వార్షిక సాధారణ సమావేశానికి హాజరవుతారు. - -

---- ----------

జమ్ముకశ్మీర్‌లో హింసాత్మక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న అంశానికి సంబంధించి లష్కరే తోయిబా అధినేత హఫీజ్ మొహమ్మద్ సయీద్, హురియత్ నాయకుడు సయ్యద్ అలీషా గిలానీల పాత్రపై విచారణ జరుపుతోన్న జాతీయ దర్యాప్తు సంస్థ నిన్న కశ్మీర్ వేర్పాటువాదులను రెండవరోజు కూడా ప్రశ్నించింది. కశ్మీర్ లోయలో ఉగ్రవాదులకు హవాలా, ఇతర మార్గాల ద్వారా నిధుల సేకరణ, వసూలు, నిధుల బదిలీకి సంబంధించి దర్యాప్తు సంస్థ ఫరూక్ అహ్మద్‌దార్, జావెద్ అహ్మద్ బాబాలను ప్రశ్నించింది. పాకిస్తాన్ నుండి నిధులు లభిస్తున్నాయని టెలివిజన్ ఛానెల్‌లో వారు చెప్పిన నేపథ్యంలో దీనిపై వివరణ ఇవ్వాలని దర్యాప్తు సంస్థ వీరిని కోరింది. ఇటీవలి కాలంలో కశ్మీర్ లోయలో పాఠశాలలు, ప్రభుత్వ ఆస్తుల ధ్వంసానికి సంబంధించి ఇప్పటి వరకు నమోదైన 13 కేసులలో అభియోగాలు మోపబడినవారి నుంచి కూడా దర్యాప్తు సంస్థ వివరాలు సేకరించింది.

-- ------------

కెనడా, పాకిస్థాన్ దేశాలతో సంబంధాలు కలిగిఉన్న ఇద్దరు అనుమానిత ఉగ్రవాదులను సరిహద్దు భద్రతాదళం, పంజాబ్ పోలీసులు సంయుక్తంగా జరిపిన ఆపరేషన్‌లో అరెస్ట్ చేశారు. ఇండో-పాకిస్థాన్ సరిహద్దు వద్ద పాకిస్థాన్ నుంచి వచ్చిన ఆయుధాలను వెతుకుతుండగా వీరిద్దరినీ అరెస్ట్ చేసినట్టు పోలీసులు తెలిపారు. గురుదాస్‌పూర్ జిల్లా శ్రీహర్‌గోబింద్‌పూర్‌కు చెందిన మాన్‌సింగ్, జలంధర్ జిల్లాలోని కర్తార్‌పూర్‌కు చెందిన షేర్‌సింగ్‌గా వీరిని గుర్తించారు.

-- -------------

పంజాబ్‌లో జలంధర్-అమృత్‌సర్ రహదారిపై ఉగ్రానంగల్ వద్ద కారు-ఆటో ఢీకొన్న ప్రమాదంలో ఇదర్దు మహిళలతో సహా ఐదుగురు మరణించారు. మరో 10 మంది గాయపడ్డారు. వీరిలో నలుగురు పిల్లలు కూడా ఉన్నారు. హోషియార్‌పూర్‌కు చెందిన 16 మంది అమృత్‌సర్‌కు ఆటోలో ప్రయాణిస్తుండగా-స్వర్ణ దేవాలయానికి వెళ్తోన్న కారు ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగిందని మా విలేఖరి తెలియజేస్తున్నారు.

-- -----------

అత్యున్నత ఆధునిక వసతులతో కూడిన తేజాస్ ఎక్స్‌ప్రెస్ రైలును-రైల్వేశాఖ మంత్రి ప్రారంభించనున్నారు. ఈ రైలు ముంబైలో ఛత్రపతి శివాజీ నుండి గోవాలోని కర్మోలీ స్టేషన్ వరకు ప్రయాణిస్తుంది. వర్షాకాలంలో వారానికి 3 రోజులు, మిగతా రోజుల్లో వారానికి ఐదు రోజులు ఈ రైలు ప్రయాణిస్తుంది. దాదర్, థానే, పన్వేల్, రత్నగిరి, కుడాల్ స్టేషన్‌లలో ఈ రైలు ఆగుతుంది.

-- -----------

అస్సాంలో నిషేధిత ఎన్‌డీఎఫ్‌బీ సంస్థకు చెందిన డిప్యూటీ కమాండర్ ఇన్ ఛీఫ్‌ను మానస్ జాతీయ పార్కు వద్ద భద్రతా దళాలు కాల్చి చంపాయి. సంఘటన జరిగిన ప్రదేశం చిరాంగ్ జిల్లా పరిధిలో ఉంది. భద్రతా దళాలు-అతడి నుండి ఆయుధాలు, పేలుడు సామాగ్రి స్వాధీనం చేసుకున్నాయి.

- ------------

ప్రధానమంత్రి మన్ కీ బాత్ కార్యక్రమానికి దేశ, విదేశాల నుండి స్పందన లభిస్తుంది. ఈ కార్యక్రమాన్ని 150 దేశాల్లో ప్రసారం చేస్తున్నారు. ప్రధానమంత్రి మన్ కీ బాత్ కార్యక్రమం దేశ భాషల్లోనే కాక రష్యా, ఫ్రెంచ్, చైనా భాషల్లో కూడా ప్రసారమవుతుందని ఆకాశవాణి విదేశీ సేవల విభాగం డైరెక్టర్ తెలిపారు.

-- -----------

ఢిల్లీలో కన్నాట్‌ప్లేస్ పాలికాబజార్ వద్ద ఉక్కుచక్ర-వారసత్వ చక్ర ప్రదర్శన శాలను కేంద్రమంత్రి కల్‌రాజ్ మిశ్రా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా నిన్న..

ప్రారంభించారు. రెండున్నర టన్నుల బరువుగల అతిపెద్దదైన ఉక్కుచక్రను స్టెయిన్‌లెస్ స్టీల్‌తో తయారు చేశారు. ఈ సందర్భంగా 70 లక్షల రూపాయలు ఖర్చుకాగల ఐదు వందల ఆధునిక రాట్నాలను 9రాష్ట్రాలకు చెందిన మహిళలకు అందజేశారు. ప్రజల సందర్శనార్థం ఏర్పాటు చేసిన ఈ చక్ర ప్రదర్శనశాల దేశానికే గర్వకారణంగా నిలువనుంది.

--          -----------

ఉత్తర కొరియా నిన్న జరిపిన బాలిస్టిక్ క్షిపణి ప్రయోగం నేపథ్యంలో ఐక్యరాజ్య సమితి భద్రతామండలి రేపు అత్యవసర సమావేశం ఏర్పాటు చేయనుంది. ఈ సమావేశం ఏర్పాటు చేయాలని అమెరికా, దక్షిణకొరియా, జపాన్ కోరినట్టు ఐక్యరాజ్యసమితి తెలిపింది. ఈ క్షిపణిని దక్షిణ ప్యాంగ్‌యుంగ్ నుండి ఐదు వందల కిలోమీటర్ల దూరం మేర ప్రయోగించినట్టు, చివరికి జపాన్ నదిలో పడిపోయినట్టు దక్షిణ కొరియా సైనికులు తెలిపారు. వారం రోజుల వ్యవధిలో ఇది రెండవ ప్రయోగం కాగా- ఈ సంవత్సరం మొత్తం 10 క్షిపనులను ప్రయోగించారు. బాలిస్టిక్ క్షిపణి ప్రయోగం విజయవంతమైందని ఉత్తర కొరియా పేర్కొంది.

-          ---------------

నేపాల్‌లో మొదటిదశ స్థానిక సంస్థల ఎన్నికల ఓట్ల లెక్కింపు దాదాపుగా పూర్తయింది. ఇప్పటి వరకు 9 శాతానికి పైగా ఫలితాలు ప్రకటించారు. 2వందల 81 స్థానిక సంస్థలకుగాను 268 స్థానిక సంస్థల మేయర్లు, ఛైర్‌పర్సన్‌ల ఫలితాలు ప్రకటించారు. నేపాల్ కమ్యూనిస్ట్ పార్టీ-యూఎంఎల్ పెద్దపార్టీగా అవతరించింది. ఈ పార్టీ 114 స్థానాల్లో విజయం సాధించగా- 8స్థానాల్లో ముందంజలో ఉంది. నేపాలీ కాంగ్రెస్ 101 స్థానాలు గెలుపొంది ఐదు స్థానాల్లో ముందంజలో ఉంది. నేపాల్ కమ్యూనిస్ట్‌పార్టీ మావోయిస్టు సెంటర్ 46 స్థానాల్లో విజయం సాధించింది.

--          ------------

హైద్రాబాద్‌లో గతరాత్రి జరిగిన ఐపీఎల్ ఫైనల్ పోటీలో ముంబై ఇండియన్స్ జట్టు రైజింగ్ పూణే సూపర్ జెయింట్స్ జట్టును ఒక్కపరుగు తేడాతో ఓడించి-ట్రోఫీని కైవసం చేసుకుంది. ఆట ప్రారంభించిన ముంబై జట్టు 8 వికెట్లకు 129 పరుగులు

చేసింది. కృనాల్‌పాండ్యా అత్యధికంగా 47పరుగుల చేశాడు. బదులుగా పూణే జట్టు 128 పరుగులు మాత్రమే చేయగలిగింది. కృనాల్ పాండ్యాకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

– ------------

బెంగళూరు ఎఫ్‌సీ జట్టు ఫెడరేషన్ కప్, ఫుట్‌బాల్ కప్‌ను గెలుచుకుంది. కటక్‌లో గతరాత్రి జరిగిన ఫైనల్స్ పోటీలో డిఫెండింగ్ ఛాంపియన్స్, 14 పర్యాయాలు విజయం సాధించిన మోహున్‌బగాన్ జట్టును బెంగుళూరు ఎఫ్‌సీ జట్టు 2–0 స్కోరుతో ఓడించింది. ఈ విజయంతో బెంగుళూరు జట్టుకు వచ్చే సంవత్సరం జరిగే ఆసియాన్ ఫుట్‌బాల్ కాన్ఫఫెడరేషన్ కప్ పోటీలలో స్థానం లభించింది.

-- ------------

బార్డెక్స్ ఛాలెంజర్ ట్రోఫీ పోటీల్లో భారతజట్టు దివిజ్‌శరణ్– పూరవ్‌రాజా 2017 తొలి టైటిల్‌ను సాధించారు. ఫ్రాన్స్‌లోని బార్డెక్స్‌లో నిన్న జరిగిన పోటీలో ఈ జోడీ మెక్సికన్– కిలీ జోడీని 6–4, 6–4 స్కోరుతో ఓడించి టైటిల్‌ను కైవసం చేసుకుంది.

-- -------------

ఢిల్లీలో నిన్న సాయంత్రం వర్షం పడటంతో ఢిల్లీవాసులు వేడి వాతావరణం నుంచి కొంచెం ఉపశమనం పొందారు. దీంతో దేశ రాజధానిలో ఉష్ణోగ్రతలు కాస్తతగ్గాయి. వర్షం, ఉరుములతో కూడిన వర్షయంతో ఆకాశం మేఘావృతమై ఉంటుందని భారత వాతావరణ శాఖ తెలియజేసింది. కనీస ఉష్ణోగ్రత 27.1 డిగ్రీల సెల్సియస్, గరిష్ట ఉష్ణోగ్రత 37 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది.

-- ------------------